TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 271 | బుధవారం 23-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం

## షేక్‌పేటలో స్తంభించిన ట్రాఫిక్



### కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం

- ▶రోడ్లపై భారీగా చేరిన వర్షపు నీరు
- ▶షేక్‌పేట ఫ్లైఓవర్ వద్ద భారీ ట్రాఫిక్‌జామ్
- ▶వాహనాలు నెమ్మదిగా కదలడంతో ఇబ్బందులు
- ▶అనవసర ప్రయాణాలు రద్దు చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసుల సూచన
- ▶మంగళ, బుధవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాల సూచన
- ▶8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన

**అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, బోయిన్‌పల్లి, దుండిగల్, గాంధీనగర్, రామ్‌నగర్, ఆర్టీసీక్రాస్‌రోడ్స్, అంబర్‌పేట, ఎస్‌ఆర్‌నగర్, బోరబండ, కోఠి, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు చేరింది. షేక్‌పేట ఫ్లైఓవర్ వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో వాహనదారులు ముందుకెళ్లలేక అవస్థలు పడుతున్నారు. భారీ వర్షం కురుస్తున్న సమయంలో అనవసర ప్రయాణాలు రద్దు చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు (మంగళ, బుధవారాల్లో) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది.

పేజి 2లో ▶

# అలాగైతే 7 రోజుల్లో హార్మూజ్‌ను తెరుస్తాం: ఇరాన్



2లో



2లో

## నదిలో 5కి.మీ కొట్టుకుపోయిన ఏనుగు పిల్ల..

తల్లి నుంచి తప్పిపోయిన ఓ ఏనుగు పిల్ల ప్రమాదవశాత్తు నదిలో పడిపోయింది . గమనించిన మత్స్యకారులు కొన్ని గంటల పాటు శ్రమించి దానిని కాపాడారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ లోని జల్పాయిగురి జిల్లాలోని బైకంఠపూర్ అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది.

## పట్టపగలే దోపిడీ.. రోగులను ఇలా ఎలా మోసం చేస్తారు?:



క్యాన్సర్ మందుల అధిక ధరలపై సుప్రీం కోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. రిటైలర్లకు కేవలం రూ.2,700కే సరఫరా అవుతున్న ఒక క్యాన్సర్ ఔషధంపై..

2లో

## వైభవంగా శ్రీవారి రథోత్సవం.. భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు



2లో

## నేడు బెంగళూరుకు తెలంగాణ మంత్రుల బృందం

2లో

## నీటి విషయంలో తెలంగాణను ముంచింది బీఆర్ఎస్ కాదా?:



హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని, కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రులు వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆక్షేపించారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. నీళ్ల కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నామని చెప్పారు.









# సంపాదకీయం

## ఈ తలకిందుల చదువును సరిచేసేదెవరు?



రైతులకు ఏ ఎరువులు వాడాలో, ఏ పురుగుల మందు ఎంత మోతాదులో వెయ్యాలో చెప్పడానికి ప్రతి గ్రామంలోనూ నిపుణుల్ని నియమిస్తామన్నది ఇటీవల తెలంగాణ ప్రభుత్వం. ఆ నిపుణులకు ఏ ఆరు నెలలో శిక్షణ ఇచ్చి నియమిస్తారు. మరి ఈ నిపుణులకు ఆరు నెలల్లో ఇవ్వగలిగిన పరిజ్ఞానాన్ని రైతులే పాఠశాల విద్యార్థులుగా ఉన్నప్పుడు, ఆ పదేళ్ల చదువులో ఎందుకు ఇవ్వలేకపోయారు? లోతైన క్లిష్టమైన థియరీ అంతా పాఠశాల, ఇంటర్ స్థాయిల్లో పెట్టి, నిత్య జీవితంలో అన్వయించుకోగల విద్యను మాత్రం పైస్థాయి కోర్సుల్లో బోధించే తలకిందుల చదువు వల్ల ఏం ప్రయోజనం?

మెకాలే విద్యావిధానాన్ని నిర్మూలించాలని అరవయ్యేళ్లుగా నినదిస్తున్నాం. కానీ ఎలా మార్చాలో, దాని స్థానంలో ఏం ప్రవేశపెట్టాలో ఎవరూ చెప్పడం లేదు. కౌమారంలోని పిల్లలు వందల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకొనే దయనీయమైన, వికృతమైన వ్యవస్థను మాత్రం తయారుచేశాం. 'చదువు అంటే ఒక ఆనందమైన అనుభూతి కదా! జ్ఞానార్జన ఒక గొప్ప జీవితానుభవం కదా' అని ప్రొఫెసర్ హరగోపాల్ రాశారు. చదువు అంటే ఒక ఆనందమైన అనుభూతి అని భావించే ఒక్క విద్యార్థినైనా మన తెలుగు రాష్ట్రాల్లో ఎవరైనా చూపించగలరా? పాఠశాల స్థాయి పిల్లల ఆనందాన్ని కబళించే ప్రధాన శత్రువు అధిక చదువు. ఒకటో తరగతి విద్యార్థికి మూడు భాషలు నేర్పాలన్న నిర్ణయం తీసుకున్నప్పుడే మన పాలకులకు విద్యావ్యవస్థపై ఎంత అవగాహన ఉన్నదో అర్థం అవుతుంది! ప్రపంచంలో ఎక్కడైనా ప్రాథమిక విద్యార్థులకు మాతృభాష మాత్రమే నేర్పుతారు. ఇతర భాషలు నేర్చుకోవాలనుకొనేవారు డిగ్రీ స్థాయిలో వారికి ఇష్టమైన భాషలు నేర్చుకుంటారు. ఒక భాషను నేర్చుకుంటున్నామంటే అందులో కనీసం మాట్లాడటం, రాయడం రావాలి కదా! ఇందులో ఎంతవరకు విజయం సాధించాం? ఒకటో తరగతి నుంచి డిగ్రీ రెండో సంవత్సరం వరకు ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా 14 సంవత్సరాలు చదివిస్తున్నాం, పరీక్షలు పెడుతున్నాం. అయినా ఆ భాషలో ఒక వాక్యం సొంతంగా రాయడం కానీ, మాట్లాడటం కానీ చేయలేకపోతున్నారు. మరి ఈ కాలాన్ని ఎందుకు వ్యర్థం చేసినట్లు? అసలు భాష నేర్చుకోవటంలోని ప్రాథమిక లక్ష్యమైన అభివ్యక్తీకరణ రానప్పుడు దాన్నెందుకు చదివిస్తున్నాం? తల్లిదండ్రులు ఇంగ్లీషు మీడియం పాఠశాలల వైపు ఆకర్షితులవటానికి ప్రధాన కారణం ఇంగ్లీషులో మాట్లాడగలగటమే కదా. ఆ పని తెలుగు మీడియంలో కూడా చేయగలిగితే, ఒకటో తరగతి నుంచే పరాయి భాషలో అర్థం అయ్యి, అవ్వకుండా బట్టీలు పట్టే క్షోభ పిల్లలకు ఉండదు. హిందీ పరిస్థితి కూడా ఇంతే. పెద్దయిన తరువాత నాలుగైదు నెలల్లో నేర్చుకోగలిగిన భాషను చిన్న పిల్లలకు పదేళ్ల పాటు బోధించి హింసించటమెందుకు? అసలు చిన్న పిల్లలకు మూడు భాషలు నేర్పడమేమిటి? వీటిలో రెండు భాషలు తగ్గినట్లయితే పిల్లలపై ఎంత బరువు తగ్గేదో ఆలోచించండి. దశాబ్దాల పాటు ప్రయోజనమేమీ కలగజేయని ఈ భాషా విధానాన్ని వెంటనే మార్చేయాలి.

జీవశాస్త్రాన్ని హైస్కూలు నుంచి ఇంటర్ వరకు తీసుకుంటే ఇందులో ముఖ్యంగా జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం ఉంటాయి. జంతుశాస్త్రంలో వెన్నెముక గల జీవులు (కార్డేటా), వెన్నెముక లేని జీవులు, ఏకకణ జీవులు, బహుకణ జీవులు, ఇతర లక్షణాల ఆధారంగా వాటి వర్గీకరణ, ప్రోటోజోవా, పొరిఫెరా, ఆర్థోపొడా, ఎకైనోడెర్మేటా వంటి ఫైలాల నుంచి సబ్‌ఫైలాలు, వాటి కుటుంబాలు చివరికి ఆయా జాతుల వరకు వందలాది నామాలు, వాటి సాధారణ లక్షణాలు, బాక్టీరియా, వైరస్, జెనెటిక్స్, జెనెటిక్ కోడ్‌లు, కణాలు, వాటి నిర్మాణం, కణ విభజన, వివిధ వ్యవస్థల నిర్మాణం, పనితీరు... ఇలా ఉన్నతస్థాయి జీవశాస్త్రం అంతా చదివేస్తారు. ఇందులో ఏ జీవీ మనకు బయట కనిపించదు. మైక్రోస్కోపులో చూడాల్సిందే. జీవులను కానీ, అంతర్గత వ్యవస్థలను కానీ, కేవలం ఊహించుకోవలసి రావటం వల్ల అవి అర్థం కావు, నిత్యజీవితంలో ఉపయోగపడవు కాబట్టి ఆసక్తి కలగదు. క్లిష్టమైన లాటిన్ పేర్లు గుర్తుండవు.

ఇవన్నీ బట్టీ పట్టి, ఇంత విశదంగా నేర్చుకుంటారు సరే... కానీ, ఇంటర్ చదివి వ్యవసాయం చేయదలుచుకున్న విద్యార్థికి పశువులను ఎలా పెంచాలో, వాటికి వచ్చే జబ్బులు ఏమిటో, అవి రాకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియదు. గేదెలకు ఏమి ఆహారంగా పెడితే ఎక్కువ పాలిస్తాయో, గొర్రెలను ఎలా కాపాడుకోవాలో, చేపల పెంపకం, పట్టు పురుగులు... ఏమీ తెలియదు. ఇవన్నీ వెటర్నరీ డాక్టరు కోర్సులో ఉంటాయి. మరి మనం పైన చెప్పుకున్న జంతుశాస్త్రమంతా దేనికొరకు చదివినట్లు?

లోతైన, క్లిష్టమైన థియరీ అంతా పాఠశాల, ఇంటర్ స్థాయిలో పెట్టి, నిత్య జీవితంలో అన్వయించుకోగల (అప్లికేషన్) విద్యను మాత్రం పై కోర్సులో పెట్టారు. నిజానికి అప్లికేషన్ కింది స్థాయిలో బోధించినట్లయితే... రోజూ చూసే జీవుల విషయం కాబట్టి విద్యార్థులు ఆసక్తితో చదువుతారు. పదో తరగతిలో చదువు మానేసినా అప్పటి వరకూ చదివిన చదువు నిత్య జీవితంలో ఉపయోగపడుతుంది. ఆసక్తి ఉన్నవారు పై చదువులకు వెళ్లి లోతుగా చదువుకుంటారు. ఇక్కడ చదవవలసింది అక్కడ, అక్కడ చదవవలసింది ఇక్కడ! ఇదీ మన తలకిందుల చదువు.

వృక్షశాస్త్రంలో కూడా ఇంతే. వరి ఎన్ని రోజుల పంటో, నారుమడి చల్లి... నాట్లు ఎందుకు వేస్తారో, వరికి వచ్చే రోగాలేమిటో, వాటిని ఎలా అరికట్టాలో ఎవ్వరికీ తెలియదు. ఇతర పంటలు, పండ్లు, పూలతోటల పెంపకం, అంట్లు కట్టడం వంటి నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే విజ్ఞానం వారికి బోధపడదు. ఏ విధంగానూ ఉపయోగపడని కష్టతరమైన నాలెడ్జిని, ఎందుకు చదువుతున్నామో తెలియకుండా పంటి బిగువున రుబ్బి పరీక్షల్లో రాసి, తరువాత దానితో ఏ ఉపయోగంలేక మర్చిపోతున్నారు.

ఫిజిక్స్, కెమిస్ట్రీలలో కూడా ఇంతే. ఎన్నో థియరీలు చదువుతారు. ఇంట్లో ఫ్యూజు పోతే వెయ్యలేరు. పొలంలో మోటారు కానీ, ఇంట్లో ఏ పరికరమైనా కానీ పాడైతే బాగుచేయలేరు. ఫ్రిజ్ ఎలా పనిచేస్తుందో చెప్పలేరు. అలాగే కెమిస్ట్రీలో అనేకం చదువుకుంటారు. వాస్తవ జీవితంలో ఏ రసాయనాన్నీ గుర్తించలేరు. మెషీన్లు, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, నీటిపారుదల, మెటలర్జీ ఇలా ఎన్నో రంగాలలో వాస్తవిక అవసరాలతో సంబంధం లేకుండా చాలా విజ్ఞానాన్ని విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే బోధిస్తున్నాం. నిజజీవిత అవసరాలను మాత్రం ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ వంటి పై స్థాయిల్లో నేర్పుతున్నాం. ఇదీ మన తలకిందుల చదువుల ప్రత్యేకత.

లెక్కల విషయం మరీ దారుణం. సాధారణంగా నిజజీవితంలో ఉపయోగపడేవి అంకగణితంలోని (అర్థమెటిక్) వడ్డీ లెక్కలు, సరాసరి, పని, కాలం, దూరం వంటివి. ఇరవై ఏళ్ల క్రితం వరకూ అంక గణితం ప్రతి తరగతిలోనూ సగం సిలబస్‌గా ఉండేది. కానీ ఇప్పుడు ఈ మొత్తాన్ని ఒకే సంవత్సరంలో ఒక చాప్టర్‌లోకి కుదించారు. ఇక మిగతా సిలబస్‌లో వాస్తవ సంఖ్యలు, కారణాంకాలు, వర్గ సమీకరణాలు, సమితులు, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి, త్రికోణమితి మొదలైనవి ఎన్నో. చదువయ్యాక నిత్య జీవితంలో వీటిని ఎప్పుడైనా ఉపయోగించిన మనిషి నాకింతవరకూ కనిపించలేదు.

ఇవన్నీ పనికిరావని కాదు. ఇవి కేవలం అకడమిక్‌గా కానీ, ఇంజినీరింగ్ వంటి కోర్సులలో కానీ ఉపయోగపడుతున్నాయి. టెన్త్‌తోనో, ఇంటర్‌తోనో, డిగ్రీతోనో చదువు ఆపే విద్యార్థి వీటిని ఎక్కడ ఉపయోగించుకోవాలి? దేశంలోని పిల్లలందరూ కనీసం పదో తరగతి వరకైనా చదువుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్బంధ సార్వత్రికవిద్య పేరుతో పిల్లలందరినీ స్కూళ్లలో పెట్టి వారికి అర్థంకాని, లాభంలేని చదువును పది పదిహేనేళ్లపాటు బలవంతంగా చదివించి, వారి సమయాన్ని వృథా చేస్తున్నాం. చదువుపై మన దృక్పథం మారాలి. సిలబస్‌లను సమూలంగా మార్చాలి. చదువంటే నిజంగా ఒక అందమైన, ఆనందమైన అనుభూతిగా చేయవచ్చు. ఈ సాహసం ఎవరు చేస్తారు? ఈ

## నీటి విషయంలో తెలంగాణను ముంచింది బీఆర్ఎస్ కాదా?:

మొదటిపేజీ తరువాయి

జూరాల డ్యామ్ వద్ద బీఆర్ఎస్ చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని మంత్రి వాకిటి మండిపడ్డారు. "ప్రస్తుతం నీరు ఎంత అందుబాటులో ఉంది? తాగునీటి అవసరాల కోసం ఎంత నీరు అవసరమో తెలుసా? రైతులకు మేలు జరగాలనే ఉద్దేశం బీఆర్ఎస్ నేతలకు లేదు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు సరిపోతాయని నాడు మీరు చెప్పలేదా? నీటి విషయంలో రాష్ట్రాన్ని ముంచింది ఎవరు? రాష్ట్ర రైతులపట్ల మరణశాసనం రాసింది మీరు. రైతులు, వ్యవసాయ పేటెంట్ కాంగ్రెస్‌దే" అని వాకిటి శ్రీహరి అన్నారు.

### నోటికి ఎంతొస్తే అంత మాటలా?మంత్రి జూపల్లి

బీఆర్ఎస్ నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. కర్ణాటక ప్రభుత్వం కాళ్లు పట్టుకోవాలని బీఆర్ఎస్ అంటోందన్న ఆయన.. రైతుల కోసం కాళ్లు మొక్కితే తప్పేముందని ప్రశ్నించారు. " నీటి అంశంపై కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నాం.ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశాం. రేపు నీళ్లు తీసుకురాబోతున్నామని బీఆర్ఎస్‌కు తెలుసు. అందుకే ఆ పార్టీ నేతలు ఇవాళ హడావుడి చేస్తున్నారు. రైతులను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు. అబద్ధాలను ప్రజలు నమ్ముతారని ఆ పార్టీ భ్రమల్లో ఉంది. గత ప్రభుత్వం జూరాలలో ఎందుకు పూడిక తీయలేదు. అందుకే జూరాలలో ఎంత నీరు ఉందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఎల్‌నినో పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు ఇవ్వండి. అంతేతప్ప.. అవసరాన్ని అవకాశంగా వాడుకోవద్దు" అని జూపల్లి మండిపడ్డారు.

## నేడు బెంగళూరుకు తెలంగాణ మంత్రుల బృందం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. జూరాల నీటి విడుదలపై కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపుల అంశంపై చర్చించారు. మంగళవారం సాయంత్రం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరు వెళ్లనున్నారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మంత్రుల బృందం భేటీ కానుంది. ఆల్మట్టి- నారాయణపూర్ నుంచి జూరాలకు నీటి విడుదలపై కర్ణాటక సీఎంతో మంత్రులు చర్చించనున్నారు.

## నాపై సోషల్ మీడియాలో అల్లుతున్నవి కట్టుకథలు: షర్మిల

మొదటిపేజీ తరువాయి

"నేను ఎవరినో కలిసినట్లు, ఎక్కడో చేరిపోతున్నట్లు నాపై సోషల్ మీడియాలో అల్లుతున్నవి కట్టుకథలు. చేస్తున్న విశ్లేషణలు పూర్తిగా నిరాధారం.. జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. నేనంటే గిట్టని వాళ్లు చేస్తున్నవి పసలేని ఆరోపణలు. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నా. వైకాపా అధ్యక్షుడు జగన్ (ా జీుస్త్రుఖఅ)ను నేను చివరిసారిగా కలిసింది నా కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి ఆహ్వానించిన సమయంలోనే. మళ్లీ ఇప్పుడు కలిసినా.. నా కుమార్తె వైఎస్ అంజలిరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందించడానికి మాత్రమే.

అన్ని రాజకీయ పార్టీల అధినేతలను నా బిడ్డ పెళ్లికి రావాలని ఆహ్వానిస్తాను. ఇందులో కొత్తేం లేదు .. వింత అంతకన్నా కాదు. కన్న కుమార్తె వివాహాన్ని అడ్డుపెట్టుకొని తెర వెనుక రాజకీయాలు చేసుకునే ఖర్మ నాకు లేదు. శుభకార్యానికి, రాజకీయానికి లింకులు పెట్టి నా విశ్వసనీయత, ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదు"అని షర్మిల పేర్కొన్నారు.

## నదిలో 5కి.మీ కొట్టుకుపోయిన ఏనుగు పిల్ల..

మొదటిపేజీ తరువాయి

అటవీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం..

బైకంఠపూర్ అటవీ ప్రాంతంలో ఓ ఏనుగుల గుంపు తీస్తా నదిని దాటుతుండగా.. నాలుగు రోజుల వయసున్న ఏనుగు పిల్ల తప్పిపోయింది. ఆ సమయంలో నదిలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో దాదాపు 5 కి.మీ మేర కొట్టుకుపోయింది. నీటిలో కొట్టుకుపోతున్న ఈ పిల్ల ఏనుగును గమనించిన కొందరు మత్స్యకారులు తీవ్రంగా శ్రమించి, దానిని సురక్షితంగా పడవలోకి ఎక్కించారు. అటవీ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఏనుగు పిల్లను తమ సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం తల్లి ఏనుగు జాడ తెలుసుకున్న అధికారులు ఏనుగు పిల్లను దానివద్దకు

## పట్టపగలే దోపిడీ.. రోగులను ఇలా ఎలా మోసం చేస్తారు?:

మొదటిపేజీ తరువాయి

క్యాన్సర్ మందుల అధిక ధరలపై సుప్రీం కోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. రిటైలర్లకు కేవలం రూ.2,700కే సరఫరా అవుతున్న ఒక క్యాన్సర్ ఔషధంపై.. రూ.27 వేల ఎంఆర్‌పీ (వీ౯ా) ముద్రించడంపై విస్మయం వ్యక్తం చేసింది. ఇది అరాచకమని, రోగుల విషయంలో పట్టపగలే జరుగుతున్న దోపిడీ అని పేర్కొంది. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉండటం ఆశ్చర్యకరమని తెలిపింది.

ఔషధాల ధరలపై కఠినమైన నియంత్రణ, జనరిక్ మందులను సూచించని వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన రెండు వేర్వేరు పిటిషన్లపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. "క్యాన్సర్ చికిత్సకు వాడే కొన్ని మందుల ఎంఆర్‌పీ ధర.. రిటైలర్లకు ఇచ్చే దాని కన్నా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఇది అరాచకం. దీన్ని దోపిడీ అనకపోతే ఇంకేమంటారు? క్యాన్సర్ చికిత్స కోసం ప్రజలు తమ ఇళ్లు, నగలను అమ్ముకుంటున్నారు. రోగులను ఇలా ఎలా మోసం చేస్తారు?" అని ధర్మాసనం మండిపడింది. ధరల నిర్ణయాన్ని ప్రధాన సమస్యగా పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు.. రూ.80కోట్ల ఆస్తుల గుర్తింపు

మొదటిపేజీ తరువాయి

దాదాపు రూ.80 కోట్లకుపైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించినట్లు సమాచారం. కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీర్‌బాద్, కూకట్‌పల్లిలో 5 అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట ప్రాంతాల్లో 4 ఓపెన్ ప్లాట్లు, విశాఖలో 800 గజాల స్థలం, బ్యాంకు ఖాతాల్లో రూ.41లక్షలు, పోస్టాఫీస్ ఖాతాల్లో రూ.12 లక్షల డిపాజిట్లు, ప్రైవేటు సంస్థలో రూ.35లక్షల మేర పెట్టుబడులతో పాటు 517 గ్రాముల బంగారం, 3 కార్లు, 4 బైక్‌లు ఉన్నట్టు గుర్తించారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం

మొదటిపేజీ తరువాయి

వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు (మంగళ, బుధవారాల్లో) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. "రోడ్లు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలి. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలి. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధం చేయాలి. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలి" అని సీఎం సూచించారు.

## 23 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం.. ఇద్దరు అరెస్టు

మొదటిపేజీ తరువాయి

నిందితుల నుంచి 23 గ్రాముల ఎండీఎంఏ, రెండు మొబైల్ ఫోన్లు, రూ.5,600 నగదు, హ్యాండ్‌బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.2.76 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

విచారణలో మహావీర్ సింగ్ రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ నుంచి ఎండీఎంఏను తీసుకొచ్చి హైదరాబాద్‌లో వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో డ్రగ్ సరఫరాతో సంబంధం ఉన్న కుల్ దీప్, కైలాష్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ బి.సుమతి పర్యవేక్షణలో ఎస్ఓటీ, మల్కాజ్‌గిరి పోలీసుల బృందాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి.

## వైభవంగా శ్రీవారి రథోత్సవం.. భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని రథాన్ని లాగి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. స్వామివారు రథంపై విహరిస్తుండగా భక్తులు అడుగడుగునా హారతులు సమర్పించారు. గోవిందనామస్మరణతో తిరుమాడ వీధులు మారుమోగాయి.

## సీమగడ్డపై నుంచి జగన్‌కు మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

రాప్తాడు: వైకాపా అధినేత జగన్‌కు సీమ గడ్డపై నుంచి మంత్రి నారా లోకేశ్ (ఛీుతీుఖ ాశీనవంష్ట్ర) మాస్ వార్నింగ్ ఇచ్చారు. 'టీచర్ల జోలికొస్తే దబిడి దిబిడే' అంటూ హెచ్చరించారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలను లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీచర్లపై దాడులు, బూతులే వైకాపా సంస్కారమా? అని ప్రశ్నించారు." జగన్.. జాగ్రత్తగా ఉండు. టీచర్ల జోలికొస్తే ఎవరినీ వదిలిపెట్టం. రెడ్ బుక్ ఉంది. కంగారు పడొద్దు.. ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు.

అంతకుముందు మంత్రి లోకేశ్‌కు.. స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. పలువురు పార్టీ నాయకులు ఆయనకు గజమాలతో సత్కరించారు. రాప్తాడు జాతీయ రహదారి కూడలి నుంచి.. తహసీల్దార్ కార్యాలయం వరకు లోకేశ్ రోడ్ షో నిర్వహించారు.

## అలాగైతే 7 రోజుల్లో హార్మూజ్‌ను తెరుస్తాం: ఇరాన్

మొదటిపేజీ తరువాయి



అమెరికా-ఇరాన్ (ఖూా-×తీుఖఅ) మధ్య దౌత్యపరమైన అంశాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ అమెరికా పర్యటన వేళ టెహ్రాన్ కీలక ప్రకటన చేసింది. అగ్రరాజ్యం తన సైనిక బలగాల మోహరింపును తగ్గించే దిశగా చర్యలు చేపడితే.. 7 రోజుల్లో హార్మూజ్ జలసంధి (ూ్తీుఖ్ ాట ని్శీతీఎబఓ)ని తిరిగి తెరుస్తామని పేర్కొంది. ఇరాన్, అమెరికాల మధ్య మధ్యవర్తిత్వం వహించే ప్రయత్నాలలో భాగమవుతున్న దేశాలతో సంప్రదింపులు జరపడానికి.. ఈ వారం న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలను వినియోగించుకోవాలని ఇరాన్ భావిస్తోంది.

ఈ ప్రతిపాదనను సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సైతం ఆమోదించారన్నారు. నిర్దేశిత కాలంలోగా వాషింగ్టన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని ఎత్తివేయకపోతే..అమెరికా స్థావరాలను మరోసారి లక్ష్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. భద్రతా మండలి నిర్దేశించిన 45 రోజుల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ తాజా ప్రతిపాదన వచ్చింది.

# గణేష్ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన బీజేపీ నేతలు

**- ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్**



వేములవాడ / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు మంగళవారం పట్టణంలోని నిమజ్జన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ.. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణపయ్యల నిమజ్జన శోభాయాత్రను భక్తులు శాంతియుతంగా, భక్తిభావంతో నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జన ప్రాంతంలో మున్సిపల్ అధికారులు తక్షణమే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. నాయకుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. సనాతన ధర్మంలో హిందువులందరినీ ఏకం చేసే మహోన్నతమైన పండుగ గణేష్ నవరాత్రులని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బాలగంగాధర్ తిలక్ ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో దేశభక్తిని, ఐక్యతను పెంపొందించారని గుర్తుచేశారు. యువత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని, పోలీసు శాఖ కూడా సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్, నాయకులు బోనాల శివ, బిల్లా కృష్ణ, గడ్డమీది శీను, జవ్వాజి శేఖర్, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన బాల్యం బలమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో 9వ మాస పోషణ వారోత్సవాలు..

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.**



వేములవాడ / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

ఈరోజు వేములవాడ పట్టణంలోని 25 వార్డ్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహించిన 9వ మాస పోషణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు,పిల్లలకు పౌష్టిక ఆహారం,ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతోపాటు సమతుల్య ఆహార తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని చిన్నారులకు అవసరమైన పోషక ఆహారం,రక్తహీనత నివారణ గురించి అంగన్వాడి సెంటర్లలో లభించే పౌష్టిక ఆహార పదార్థాల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగిందని పౌష్టిక ఆహారమే చిన్నారుల ఆరోగ్యానికి బలమైన పునాది అని అంగన్వాడి సెంటర్లలో చిన్నారులలో మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు లభించే ఆహార పదార్థాలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని తల్లిదండ్రులు కూడా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిల్లలకు సమతుల్య ఆహారం అందిస్తూ వారి ఆరోగ్య పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడి టీచర్ జ్యోతి, ఆశా వర్కర్ వైష్ణవి,ఆయా జ్యోతి, బాలింతలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా దివస్/ గంభీరావుపేట:

గంభీరావుపేట మండలం రాజరాజేశ్వర్ కాలనీ, లింగన్నపేట, కొత్తపల్లి అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన అంగన్వాడి మన బాధ్యత అనే అంశాన్ని ఎంచుకున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు కళావతి, స్వరూప ఆయా అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారం పై గర్భిణీలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు, పౌష్టికాహారాన్ని గర్భవతులకు ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అంగన్వాడి కేంద్ర టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడలో గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి.

**200 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత.**

**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి.**

**- ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా పికెట్స్ ,పుష్షింగ్ పార్టీ లు ఏర్పాటు.**

**- నిర్ణిత సమయానికి నిమర్జనం పూర్తి చేసి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి.**

**- శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు,నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహిస్తే చర్యలు తప్పవు.**

**- వేములవాడ పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఆలయ గుడి చెరువు వద్ద ఏర్పాట్లను మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

వేములవాడ / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

వేములవాడ పట్టణ పరిధిలో సుమారు 320 గణేష్ మండపాల్లో గణనాథులు కొలువుదీరగా, బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం, శోభాయాత్రను "జీరో యాక్సిడెంట్ జీరో ఇన్సిడెంట్" లక్ష్యంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.నిమజ్జనం సందర్భంగా 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు తదితర భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పికెట్లు, పుషింగ్ పార్టీలను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి అయ్యేలా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని, ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా సహకరించాలని కోరారు.గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో నిబంధనలు తప్పక పాటించాలి.- నిమజ్జనం రోజున ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చర్యలు తప్పవు.

- గణేష్ మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ఆలస్యం చేయకుండా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.- శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే





విధంగా పాటలు వినిపించడం, బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

- శోభాయాత్రలో క్రమపద్ధతిలో క్యూ పాటిస్తూ, వాహనాలు మంచి కండిషన్లో ఉండేలా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొని ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.- శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన పోలీస్ వారికి సమాచారం అందించాలి.- శోభాయాత్ర సందర్భంగా పాల్గొనే భక్తులకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

# సిరిసిల్లలో కబ్జాలపై సీఎం రేవంత్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నేతల డిమాండ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందని, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లపై పచ్చి అబద్ధాలు మాట్లాడారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మున్సిపల్ ఛైర్పర్సన్ జిందం కళ, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వైస్ ఛైర్మన్ దార్ల సందీప్లతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ.. సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జా అయ్యాయని, అందులో 2,400 ఎకరాలు రికవరీ చేశామని సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై వెంటనే గ్రామాల వారీగా, పేర్లతో సహా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పి, అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు. సమాచారం కోసం ఇప్పటికే ఆర్టీఐ దరఖాస్తు చేశామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కెసిఆర్, కెటిఆర్లపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పగటికలలు కంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి




గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ.. హామీలను నెరవేర్చలేక సీఎం డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా మాట్లాడి సీఎం పదవి గౌరవాన్ని దిగజార్చారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు నాలకొండ రాఘవ రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, చంద్రయ్య, రాజు, స్వాతి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాసి, తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**- ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్**

ఎల్లారెడ్డిపేట మండలం / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

ఎల్లారెడ్డిపేటలో రెండు రోజుల క్రితం రాత్రి షట్టర్ పైకి రాయి విసిరారంటూ, రాళ్ల కుప్పలు ఉన్నాయని చెప్పి తప్పుడు వార్తలు రాసి వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేయడమే కాకుండా షేర్ చేసి ఈ ప్రాంతంలో వేర్వేరు వర్గాల మధ్య గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు. ఇట్టి విషయంలో తక్షణమే ఎల్లారెడ్డిపేట పోలీసులు స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేసి ఒకే వర్గానికి చెందిన మిత్రుడు తమాషా కోసం చేసినటువంటి చిన్న సంఘటనని పెద్దదిగా కల్పించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును. ఇందుమూలంగా ఎల్లారెడ్డిపేట మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా ఏదైనా విషయం తెలిసినచో అది నిజమా, అబద్ధమా అని నిర్ధారించుకోకుండా సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచురించినచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. ఏదైనా మీ దృష్టికి వచ్చినచో తక్షణమే పోలీసువారికి సమాచారం అందించాలని, సిసి ఫుటేజ్ నిర్వాహకులు సీసీ ఫుటేజ్ నీ బయటవారికి ఎవరికి ఇవ్వరాదు. ఇట్టి




సమాచారాన్ని పోలీసులకు తెలియకుండా అనధికారికంగా ప్రచురించరాదు. ప్రతి ఒక్కరూ ఎలాంటి ఉద్వేగాలకు లోన్ కాకుండా సమయం మనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ తెలిపినారు.

# వినాయక సేవలో చల్మెడ: భక్తులకు అన్న ప్రసాద వితరణ

**- ఐక్యత, సేవా భావానికి ఉత్సవాలు ప్రతీక: చల్మెడ లక్ష్మీ నరసింహారావు**

వేములవాడ / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అందరికీ వినాయకుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



# కేటీఆర్ నీ పతనం ఈ నెల 30 నుండి మొదలు కాబోతుంది

- రేవంత్ రెడ్డి సభ సిరిసిల్ల లో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పడుతుంది
- పది సంవత్సరాలలో రాజన్న ఆలయానికి నయా పైసా ఇవ్వని కేటీఆర్ కేసీఆర్ రాజన్న ఆలయానికి వచ్చి ముక్కు భూమికి రాసి రాజన్న ను క్షమాపణ కోరాలి..
- సెప్టెంబర్ 30న సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి
- లక్ష మందితో భారీ బహిరంగ సభ
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

కేటీఆర్ నీ పతనం ఈ నెల 30 నుండి మొదలు కాబోతుందని,రేవంత్ రెడ్డి సభ సిరిసిల్ల లో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పడుతుందని, సెప్టెంబర్ 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహిస్తున్నామని ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..మంగళవారం వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు భవిష్యత్‌లో ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు..సిరిసిల్లలో రేవంత్ రెడ్డి సభ ప్రకటనతో బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైందని విప్ అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల చేనేత రంగానికి, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులకు, జిల్లా అభివృద్ధికి చేసిన కృషిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి సభతో సిరిసిల్లలో రాజకీయంగా కొత్త చర్చ ప్రారంభమవుతుందని, కేటీఆర్ రాజకీయ పతనం సెప్టెంబర్ 30 నుంచి మొదలవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్, కేసీఆర్ రాజన్న సన్నిధికి వచ్చి గతంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఫామ్‌హౌస్ సంస్కృతిని బీఆర్ఎస్ తీసుకొచ్చిందని ఆరోపించిన ఆది శ్రీనివాస్.. ఎర్రవెల్లి, రంగనాయకసాగర్, జన్వాడ తదితర ప్రాంతాల్లోని ఫామ్‌హౌస్‌ల అంశాన్ని ప్రస్తావించారు. 22ఏ భూముల అంశంలో పేదలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 22ఏ జాబితాలో ఉన్న పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిరిసిల్లలో భూముల వ్యవహారంపై తమ వద్ద ఉన్న అంశాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని చెప్పారు.సభకు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేలా గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ గ్రామానికి ఎన్ని బస్సులు అవసరమో ముందుగానే తెలియజేస్తే జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్సులను ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలాల వారీగా ప్రజలను సమీకరించడంతో పాటు వివిధ సామాజిక, రాజకీయ వర్గాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకుల సమన్వయంతో సభను విజయవంతం చేయాలని కోరారు.చేనేత రంగానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్లకు పైగా బకాయిలు మిగిలాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను చెల్లించడంతో పాటు చేనేత కార్మికులకు పని కల్పించే చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. గత ఏడాది సుమారు 6.66 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్లు ఇవ్వడంతో పాటు పాఠశాల యూనిఫామ్ తదితర ఆర్డర్ల ద్వారా పవర్‌లూమ్, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు సుమారు 4.60 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తికి ఆర్డర్లు ఇచ్చినట్లు వివరించారు.చేనేత కార్మికులకు సుమారు రూ.49 కోట్ల రుణమాఫీ చేసినట్లు, రూ.50 కోట్లతో యార్న్ డిపోను ఏర్పాటు చేసి, ఇప్పటివరకు సుమారు రూ.69 కోట్ల విలువైన యార్న్‌ను 90 శాతం సబ్సిడీపై అందించినట్లు విప్ పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధికి హామీలు ఇచ్చినా ఆశించిన స్థాయిలో నిధులు విడుదల కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు సుమారు రూ.250 కోట్ల మేర నిధులు వెచ్చిస్తున్నట్లు పేర్కొంటూ, ఆలయ రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు.కలికోట సూరమ్మ ప్రాజెక్టు భూసేకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.80 కోట్లు విడుదల చేసి పనులను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుతం సుమారు రూ.1,000 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22.25 లక్షల కుటుంబాలకు సుమారు రూ.20,650 కోట్ల రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను కూడా సభలో ప్రజలకు వివరించాలని సూచించారు.వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో దశలో 2,000 ఇళ్లను మంజూరు చేస్తున్నామని, గతంలో ప్రారంభ దశలో 3,500 ఇళ్లను మంజూరు చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను పెద్ద సంఖ్యలో సభకు తీసుకురావాలని సూచించారు.2018–19 కాలంలో ధరణి వ్యవస్థను ఉపయోగించుకుని పెద్ద ఎత్తున భూములు బదలాయింపు జరిగాయని ఆరోపిస్తూ, అర్హులైన పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.22–ఏ పరిధిలో నష్టపోయిన పేదల భూములకు పరిష్కారం చూపడంతో పాటు, ఆ భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వెల్లడించిన విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు.బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి పెరిగిందంటూ విప్ తీవ్ర విమర్శలు చేశారు. ఎర్రవల్లి, రంగనాయకసాగర్, జన్వాడ, అజీజ్‌నగర్, మొయినాబాద్ తదితర ప్రాంతాల్లో కొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన ఫామ్‌హౌస్‌ల చుట్టూ ప్రభుత్వ, అసైన్డ్, శిఖం తదితర భూముల అంశాలు ఉన్నాయని ఆరోపించారు.ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు ఇప్పటికే వెల్లడించిన వివరణలు, అధికారిక రికార్డుల ఆధారంగా వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, భూముల వ్యవహారాలపై ప్రభుత్వం పరిశీలనలను చేస్తున్నదన్నారు..జిల్లా ఏర్పాటు కోసం ప్రజలు, ఉద్యమకారులు చేసిన పోరాటం ఫలితంగానే జిల్లా ఏర్పడిందని, దీనిని ఒక్క వ్యక్తి సాధించిన విజయంగా ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు.జిల్లా కేంద్రానికి విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు రావడం సహజ ప్రక్రియలో భాగమని, వాటి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.సెప్టెంబర్ 30 సభ విజయవంతానికి గ్రామస్థాయి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ప్రతి గ్రామానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, బస్సుల ద్వారా ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.సెప్టెంబర్ 30న సిరిసిల్లలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ద్వారా గత 1,000 రోజుల కాంగ్రెస్ పాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, భవిష్యత్‌లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే కార్యాచరణను ప్రజలకు వివరించనున్నట్లు విప్ తెలిపారు..

### సభా స్థలిని పరిశీలించిన విప్

సన్నాహక సమావేశం అనంతరం ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి సీఎం సభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు.

## వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో చోరీ..

- ఎంపీడీవో ఆఫీస్ లోని ఫ్యాను, కేబుల్ వైర్ ఎత్తుకెళ్లిన దుండగులు
- ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీమ్‌ను రప్పిస్తున్నట్లు సమాచారం..

వేములవాడ / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్




వేములవాడ పట్టణంలోని రూరల్ మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలోకి చొరబడి ఒక ఫ్యాను, కేబుల్ వైరును ఎత్తుకెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం విధులకు వచ్చిన మహిళా సిబ్బంది కార్యాలయాన్ని శుభ్రపరుస్తున్న సమయంలో ఈ చోరీ ఉదంతం వెలుగులోకి వచ్చింది. పరిసరాలను గమనించిన ఆమె వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి, ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీమ్‌ను రప్పిస్తున్నట్లు తెలిపారు. అసలు ఈ చోరీ ఎలా జరిగింది? ఎవరు చేశారనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## సిరిసిల్ల నర్సింగ్ కాలేజ్ అవుట్‌సోర్సింగ్ యూనియన్ ఎన్నిక: అధ్యక్షుడిగా చల్లా వినాయక్

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా సీహెచ్. వినయ్, ఉపాధ్యక్షులుగా ఎస్. కిరణ్, కే. భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం సమిష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగులు, సభ్యులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గ ఎన్నిక పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికైన నేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాటన్ చీరల కార్మికుల సమ్మె 23వ రోజుకు చేరిక: కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష

- రేపటికల్లా కూలీ పెంపు సమస్య తీర్చాలి: యజమానులను ఆదేశించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్




కాటన్ చీరల తయారీ కార్మికులు, ఆసాములు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. కూలి పెంపు పట్ల యజమానుల వైఖరిని నిరసిస్తూ, స్పందించని యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. ?ఈ సందర్భంగా కలెక్టరేట్‌కు వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మూషం రమేష్, కోడం రమణ కలిసి సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్ సాయంత్రం చేనేత జౌళి శాఖ అధికారుల సమక్షంలో యజమానులు, కార్మిక ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రేపటికల్లా కూలీ పెంచి సమ్మెను విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని యజమానులను ఆదేశించారు. ఇందుకు స్పందించిన యజమానులు బుధవారం కార్మిక ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. ?ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీరాం సదానందం, ఒడ్డాల వీరేశం, వేముల చిరంజీవి, బొద్దుల లక్ష్మణ్, ఆడెపు నరేందర్, వీరబత్తిని రవీందర్, కొలిపాక మల్లేశం, రచ్చ సూర్యనారాయణ, దాసరి రాజేశం, అయ్యోరి శంకరయ్య, తుమ్మ లింగయ్య, తడుక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మారుపాకలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

- తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ఐలమ్మ: సర్పంచ్ దొబ్బల మల్లేశం




వేములవాడ / సెప్టెంబర్ 22 ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకుస్థాపన చేసిన అనంతరం సర్పంచ్ దొబ్బల మల్లేశం మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, దొరల అరాచకాలపై ఎర్రజెండా పట్టి ధీరత్వంతో పోరాడిన మహా వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాట పటిమ, త్యాగాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం గర్వకారణమని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాల శేఖర్, చందు ప్రదీప్, మాజీ సర్పంచ్ స్వయంప్రభ, సింగిల్ విండో డైరెక్టర్ చెరుకు తిరుపతి, రాష్ట్ర రజక సంఘం మాజీ కన్వీనర్ మైలారం రాము, పంచాయతీ కార్యదర్శి, రజక సంఘం కుల బాంధవులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
23-09-2026

# గణపయ్యకు ప్రత్యేక పూజలు..

- మొక్కులు చెల్లించిన భక్తులు
- వైభవంగా అన్నప్రసాద వితరణ

ప్రజాదివాస్



మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్యకు అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాత వెంకటలక్ష్మీ దుర్గాగౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు వైభవంగా అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని యూత్ సభ్యులు నరేష్, వంశీ, లడ్డు, అభిషేక్, అభిలాష్, సంతోష్, నిఖిల్, సాగర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం..

ప్రజాదివాస్



ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమకొండ మండల కేంద్రంలోని ఆయుర్వేద డిస్పెన్సరీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాగసుధ తెలిపారు. శిబిరంలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కీళ్లవాతం, నడుము నొప్పి, మెడ నొప్పి, దగ్గు, జలుబు, ఆయాసం, కిడ్నీలో రాళ్ళు, జీర్ణ సంబంధిత సమస్యలు తదితర వ్యాధులకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు అవసరమైన ఆయుర్వేద మందులు పొందాలని డాక్టర్ రాగసుధ కోరారు.

# పద్మభూషణ్ బిరుదుతో బి.ఆర్. రామానంద యోగికి గౌరవం..

-కామారెడ్డి రచయితకు ప్రతిష్ఠాత్మక పురస్కారం
-ఘనంగా సన్మానం

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, యోగా సాధకుడు బి.ఆర్. రామానంద యోగికి ప్రతిష్ఠాత్మక భారతీయ పద్మభూషణ్ బిరుదు లభించింది. సాహిత్య రంగంలో ఆయన చేసిన విశేష సేవలు, విద్యా నైపుణ్యం, పరిశోధనతో పాటు సామాజిక ఉన్నతికి అందించిన సేవలను గుర్తిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా నలుగురికి ఈ గౌరవం లభించగా, తెలంగాణ నుంచి బి.ఆర్. రామానంద యోగి ఎంపిక కావడం విశేషం. సాహిత్యం, యోగా రంగాల్లో ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ తనదైన ముద్ర వేసుకున్న ఆయనకు ఈ పురస్కారం దక్కడం పట్ల కుటుంబ సభ్యులు, సాహితీవేత్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామానంద యోగి మాట్లాడుతూ.. తన గురువు డాక్టర్ బి.కె.ఎస్. అయ్యంగార్ ఆశీర్వాదంతోనే ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. పురస్కారం అందుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న అనంతరం కామారెడ్డి పట్టణానికి చేరుకున్న బి.ఆర్. రామానంద యోగిని పట్టణ ప్రజలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు..

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర

ప్రజాదివాస్

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మత్తు పదార్థాల నిర్మూలన కమిటీ నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, అక్రమ రవాణా నివారణ, తనిఖీలు, దాడులు, ప్రజలు, విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు, దాడులను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అనుమానాస్పద ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోలు, ఇతర వాహనాల్లో తరలించే వారిపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓవర్‌లోడింగ్‌కు పాల్పడే వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీఓ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు, దరఖాస్తులను స్వీకరించి తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబపరమైన నష్టాలను విద్యార్థులకు వివరించాలని సూచించారు. మత్తు పదార్థాల నియంత్రణ ఒక్క



శాఖ బాధ్యత కాదని, పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం సానుకూల స్పందన..

- సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి మహమ్మద్ ఘాజీ కృతజ్ఞతలు

ప్రజాదివాస్

తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అభివృద్ధి, కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉర్దూ లెక్చరర్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు మహమ్మద్ ఘాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో నూతన కోర్సుల ఏర్పాటు, లైబ్రరీ, సెమినార్ హాల్, హెల్త్ సెంటర్‌కు అంబులెన్స్ తదితర మౌలిక వసతులు కల్పించాలని ప్రిన్సిపల్, విద్యార్థులతో కలిసి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఘాజీ తెలిపారు. విద్యార్థుల సమస్యలపై షబ్బీర్ అలీ వెంటనే స్పందించి, అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నూతన కోర్సులు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉర్దూ లెక్చరర్ కొరత సమస్యను కూడా ప్రభుత్వ సలహాదారు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉర్దూ గెస్ట్ లెక్చరర్‌ను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యా





అవసరాలు, యూనివర్సిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం స్పందించడం అభినందనీయమని మహమ్మద్ ఘాజీ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# త్వరలో సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవం..

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

ప్రజాదివాస్

ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించేందుకు ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కిచెన్‌లో ఏర్పాటు చేసిన వివిధ యంత్రాలు, సామగ్రిని పరిశీలించి వాటి సామర్థ్యం, పనితీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. త్వరలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందుబాటులోకి వస్తుందన్నారు. మెదక్ జిల్లాలోని 395 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 30 వేల మంది విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక అల్పాహారం అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో మరింత నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం కావడంతో పాటు విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి, హెచ్‌కేఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ బ్రేక్‌ఫాస్ట్ ఇన్‌చార్జి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నివారణకు అవగాహనే ప్రధానం..

ప్రజాదివాస్



హెచ్ఐవి నివారణకు అవగాహనే ముఖ్యమని దోమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం దోమకొండలోని బాలికల, బాలుర, పలుగడ్డ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్యశాఖ, వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి ఐసీటీసీ కౌన్సిలర్ మేక నాగరాజు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తి చెందే మార్గాలు, లక్షణాలు, నివారణ చర్యలపై విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వివరించడంతో పాటు, వారిపట్ల ఎలాంటి వివక్ష చూపరాదని సూచించారు. హెచ్ఐవి, ఎస్టీఐ వ్యాధుల రిస్క్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు శరత్‌కుమార్, రాధాలక్ష్మి, జశ్వంత్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ బాలకిషన్, ఎస్ఎస్‌కే అవుట్‌రీచ్ వర్కర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్లుగా ఒకే చోట.. జూనియర్ అసిస్టెంట్‌దే పెత్తనమా..?

-హుండీ లెక్కింపులో సమాచారంపై గందరగోళం.. అధికారుల తీరుపై ప్రశ్నలు

ప్రజాదివాస్

ఏడుపాయల వనదుర్గాభవాని దేవస్థానంలో హుండీ లెక్కింపు సందర్భంగా అధికారుల వ్యవహారశైలిపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అచ్చునపల్లి శ్రీనివాస్ సుమారు 25 సంవత్సరాలుగా ఇదే దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్నారన్న విషయం చర్చనీయాంశంగా మారింది. ఇంత సుదీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి విషయంలో శాఖాపరమైన నిబంధనలు, బదిలీ మార్గదర్శకాలు అమలవుతున్నాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.హుండీ లెక్కింపు సందర్భంగా మీడియా ప్రతినిధులు వివరాలు కోరిన సమయంలో ఈవో "ఆఫీసు వద్ద వాయిస్ ఇస్తాను" అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు జర్నలిస్టులు తెలిపారు. అనంతరం హుండీ లెక్కింపునకు సంబంధించిన వివరాలపై ప్రశ్నించగా, "ఇవ్వను.. నాకు తెలుసు" అంటూ సమాధానం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ పరిణామం దేవస్థానంలో అధికారిక సమాచారాన్ని ఎవరు, ఏ విధంగా వెల్లడించాలన్న దానిపై చర్చకు దారితీసింది.అధికారుల కంటే సిబ్బంది మాటే చెల్లుతుందా? దేవస్థానానికి సంబంధించిన హుండీ లెక్కింపులు, ఆదాయ వివరాలు వంటి కీలక అంశాల్లో అధికారిక సమాచారం పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది. మీడియా ప్రతినిధులు సమాచారం కోరినప్పుడు దానిని అందించే బాధ్యత ఎవరిది? ఏ విధానాన్ని అనుసరించాలి? అనే అంశాలపై దేవస్థానం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు అంటున్నారు.అదే సమయంలో సుదీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల విషయంలో శాఖాపరమైన మార్గదర్శకాలు పాటిస్తున్నారా? వారికి సంబంధించిన బదిలీ, విధుల మార్పు తదితర అంశాలపై ఉన్న నిబంధనలు అమలవుతున్నాయా? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.ఉన్నతాధికారులు దృష్టి సారించాలి భక్తులు సమర్పించే కానుకలతో ముడిపడిన హుండీ ఆదాయానికి సంబంధించి పూర్తి పారదర్శకత అవసరం. హుండీ లెక్కింపులో



అనుసరిస్తున్న విధానం, ఆదాయ వివరాలు, మీడియాకు సమాచారం అందించే అధికారిక విధానంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.జూనియర్ అసిస్టెంట్ సుదీర్ఘకాలంగా ఒకే దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అంశంతో పాటు, హుండీ లెక్కింపు సమయంలో మీడియాకు సమాచారం అందించడంలో చోటుచేసుకున్న పరిణామాలపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# లొంగిపోయిన ఎక్స్ట్రీమిస్టుల పునరావాసంపై సమీక్ష..

ప్రజాదివాస్



లొంగిపోయిన ఎక్స్ట్రీమిస్టులకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన పునరావాస ప్రయోజనాలపై జిల్లా స్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పునరావాస ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు.ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం లొంగిపోయిన వ్యక్తుల అర్హతలను పరిశీలించి, వారికి అందించాల్సిన పునరావాస ప్రయోజనాలపై సమీక్షించారు. అర్హులైన వారికి నిబంధనలకు అనుగుణంగా ప్రయోజనాలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.లొంగిపోయిన వ్యక్తులకు పునరావాసం కల్పించడం ద్వారా వారు సాధారణ జీవనంలో స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధానాల మేరకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్.వై. గిరి, కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లి మండలంలో ప్రజావాణి కి ఆరు దరఖాస్తులు

- పరిష్కరించాలని ఆదేశించిన అధికారులు

ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా ఎండ పల్లి మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ ) కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో డి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా పలు శాఖల అధికారులు హాజరైనారు ఈ ప్రజావాణి లో (ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని . మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) డి. కృపాకర్ తెలిపారుప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన 06 దరఖాస్తులు (అర్జీ /పిటిషన్స్ ) స్వీకరించబడ్డాయిఅని ఎంపీడీవో తెలిపారు అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఎంపీడీవో కృపాకర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృపాకర్ మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించిన ఒక పిటిషన్ జిల్లా వ్యవసాయ శాఖకు సంబంధించిన ఒకటి గృహ నిర్మాణానికి సంబంధించిన పిటిషన్లు మూడు









పిటిషన్లు ఇలా వచ్చాయని తెలుపుతూ ఈ పిటిషన్ లను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు ఈ ప్రజావాణికి హాజరైన వివిధ శాఖల అధికారులు (మొత్తం 13 మంది):. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ): డి. కృపాకర్
తహశీల్దార్ కార్యాలయం నుండి జూనియర్ అసిస్టెంట్ సి హెచ్ . సాయికుమార్ .మండల వ్యవసాయ శాఖ అధికారి ( ఎం ఏ ఓ ): కే. మహేష్ వెటరనరీ అసిస్టెంట్ సర్జన్ ( వి ఏ ఎస్ ) డాక్టర్ మనోజ్ కుమార్ మండల విద్యాధికారి ( ఎం ఈ ఓ ): బి కిషోర్ కుమార్ (అసిస్టెంట్ ) వైద్య అధికారి (పీహెచ్ సి ): ఎస్ శ్రీనివాస్, ఎంపీహెచ్ఏ శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి (సీడీపీఓ ఽ అంగన్వాడీ): యం.ఆండాలు ఎస్సీ సంక్షేమ శాఖ. ఎండీ . అప్సర్ హెచ్ డబ్ల్యు ఓ .మండల హౌసింగ్ అధికారి / ఏ ఈ : ఎస్. గౌతమి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ / రెంజ్ ఆఫీసర్: ఇ. నరేష్ సహాయ ఇంజనీర్ (టీజీ ఎన్ పి డి సి ఎల్ ):( ఏ ఈ )బి సమ్మయ్య పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖ నుండి కానిస్టేబుల్ ఎం రత్నకుమార్ .మిషన్ భగీరథ. జి భూమయ్య (హెల్పర్.) మరియు పిటీషనర్లు హాజరైనారు

# 45వ వార్డులో పలు వినాయక మండపాలను దర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్..

ప్రజాదివాస్



కామారెడ్డి పట్టణంలో కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 45వ వార్డులోని పలు వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మంగళవారం దర్శించుకున్నారు. గడి రోడ్ సమీపంలోని గాయత్రి ఆదర్శ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులు ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని, లంబోదరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం.కే. ముజీబుద్దీన్, కాసార్ల స్వామి, 45వ వార్డు కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల్, యూత్ సభ్యులు చంద్రకాంత్, ప్రశాంత్, అరవింద్, భరత్, శ్రీధర్, రవి, రాజశేఖర్, చింటు, విఘ్నేష్‌తో పాటు కాలనీ వాసులు, స్థానిక భక్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ట్రాఫిక్ డైవర్షన్లు..

ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఈ నెల 23వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి తాత్కాలిక ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు జిల్లా పోలీస్ శాఖ ప్రకటించింది. భక్తుల భద్రతతో పాటు శోభాయాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.ప్రత్యామ్నాయ మార్గాలు ఇలా..1. కరీంనగర్/సిరిసిల్ల వైపు నుంచి కామారెడ్డికి వచ్చే వాహనాలు: సిరిసిల్ల బైపాస్ఎన్ హెచ్-44టేక్రియాల్ బైపాస్ మార్గం ద్వారా కామారెడ్డి పట్టణంలోకి ప్రవేశించాలి. 2. కామారెడ్డి నుంచి కరీంనగర్/సిరిసిల్ల వైపు వెళ్లే వాహనాలు:కొత్త బస్టాండ్ఇందిరాగాంధీ స్టేడియంటేక్రియాల్ బైపాస్ ఎన్ హెచ్-44సిరిసిల్ల బైపాస్ మార్గాన్ని వినియోగించాలి. 3. కొత్త బస్టాండ్ నుంచి పాత





బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలు:కొత్త బస్టాండ్అశోక్‌నగర్‌రైల్వే గేట్ వరకు వచ్చి,మార్గం-1: కలెక్టర్ కార్యాలయంగుమస్తా కాలనీరామారెడ్డి వైపు వెళ్లవచ్చు.మార్గం-2: ఓం శాంతి భవనంరాజీవ్‌నగర్‌టీచర్స్ కాలనీఇంద్రనగర్ కాలనీ వైపు వెళ్లవచ్చు. 4. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు: యథావిధిగా పాత మార్గం ద్వారానే వెళ్లవచ్చు. 5. హైదరాబాద్/పాత రాజంపేట వైపు నుంచి కామారెడ్డికి వచ్చే వాహనాలు:టేక్రియాల్ బైపాస్ఇందిరాగాంధీ స్టేడియంకొత్త బస్టాండ్ మార్గం ద్వారా పట్టణంలోకి ప్రవేశించవచ్చు.భారీ వాహనాలకు ప్రవేశం లేదు నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా 23వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి శోభాయాత్ర పూర్తయ్యే వరకు భారీ వాహనాలకు కామారెడ్డి పట్టణంలోకి ప్రవేశం ఉండదని పోలీసులు తెలిపారు. శోభాయాత్ర జరిగే మార్గంలో ఎలాంటి వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ డైవర్షన్లు నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగిస్తూ పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. "మీ భద్రతే మా బాధ్యత.. మీ సహకారమే గణేష్ నిమజ్జన శోభాయాత్ర విజయానికి బలం" అని తెలిపారు.

# వీరా నాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాదివాస్



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని వీరనాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దర్శన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్ గుమ్ముల వెంకటేష్ గంద్ర శ్రీకాంత్ రావు వెలుగటూర్ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ మీరు మురళి గౌడ్ సందీప్ రెడ్డి గుమ్మల అజయ్ దేవేందర్ రెడ్డి గోపతి నరేష్ వీర నాని యూత్ సభ్యులు పాల్గొన్నారు

# వి బి జి రామ్ జి పథకంలో

- వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులు ప్రారంభించిన : సర్పంచ్ భూపెల్లి. రాజయ్య

ప్రజాదివాస్



జగిత్యాల జిల్లా వెలుగటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా నీటి సంరక్షణ భూగర్భ జలాల పెంపు లక్ష్యం గా వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ భూపెల్లి. రాజయ్య, ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య పంచాయతీ కార్యదర్శి కె కుమార్ ఈ సందర్భంగా సర్పంచ్ భూపెల్లి రాజయ్య మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వర్షపు నీటిని నిలువ చేసి భూగర్భ జలాలను పెంపొందించుకోవడంతోపాటు గ్రామంలో నీటి వనరులను సంరక్షించేందుకు ఉపయోగపడుతుందని పశుపక్షాదులకు దాహం తీర్చుతుంద తెలిపారు